


# పిచ్చితల్లి

అమ్మంగి వేణుగోపాల్

"ఇంతగనం కోపమెందుకు దేవుడా, ఇగ సాలు ఇగసాలు. నీ పిల్లలమీద ఇగ సన్న కడుపుల దయ బుట్టనీ."

మసక చూపుతో పైకి చూస్తూ శూన్యంతో మొరపెట్టుకున్నది ముసలమ్మ. రెండు రోజులనుంచి ఒకటే వాన.

ఆకాశం చిల్లులు బడ్డదో లేదోగాని, ఆ గుడిసె మాత్రం చిల్లులు పడి జల్లెడ యింది. చిల్లులవద్ద బొంతను, పిలికలైన గొంగడితో జతచేసి దాను కప్పుకొని, ఒడిలోని తొమ్మిదేళ్ళ మనుమరాలును తన శరీరంతో కప్పింది. ఇద్దరూ తడిసి ముద్దైనారు. గిజగిజ వణుకుతున్నారు. లోపల అంతా మడుగు. మట్టివి, అల్యూమినియంవి పాత్రలు పడవలై అటూ యిటూ తిరుగుతూ ఆడుకుంటున్నాయి.

నిన్న కొంచెమైనా అటూ యిటూ తిరిగరు కాని ఇవ్వాళ పొద్దుటినుంచి లేవటానికి వీల్లేకపోయింది. ముసలి కీళ్ళూ, పసికీళ్ళూ విపరీతంగా నొప్పులు పెట్టి పెట్టి యిప్పుడు మొద్దుబారిపోయాయి. పసిది ఒడిలోనే నిద్రపోయి ఉరుమురిమి నప్పుడు నిద్రలోనే ఉలిక్కిపడుతూ అమ్మమ్మను యింకా గట్టిగా పొదివి పట్టుకుంటున్నది.

"ఇగసాలు దేవుడా, ఇగసాలు. పండు రాలిపోతే రాలిపాయె, పూతను రాలగొట్టకు పుణ్యముంటది." అంటూ అప్పుడప్పుడు కన్నీళ్ళు పెట్టుకుంటున్నది. కాని దేవుడే ఓదారుస్తూ తుడుస్తున్నట్టు, వాననీళ్ళు చిప్పటికప్పుడు ఆమెకళ్ళను కడిగేస్తున్నాయి.

మళ్ళీ చిన్నాళ్ళకో ఇలాంటి వానలో ఆడుకోవటం అనుకుంటూ, విపరీతమైన సంతోషంతో అల్లరిచేస్తూ ఆడుకుంటున్నది గాలి. గుడిసెమీది పూరి పూర్తిగా వానగాలితో కొట్టుకొనిపోయింది. కొన్ని వాసాలు కూడా పడిపోయినై.

ఎక్కడో పిడుగుపడ్డ చప్పుడుకు పిల్ల ఉలిక్కిపడి లేచింది.

"అవ్వా బుగులైతున్నదే" అన్నది నీరసపడ్డ కళ్ళతో దూరంగా చూస్తూ.

"ఏం సేతు బిడ్డా నేనేం సేతునే. ఆన దేవుడు పగబట్టిండు. ఈ ఆవలో నిన్నాది కంట దీసకబోడునే"

"ఆ బంగ్లాలకు బోదామే."

"ఓలు రానిస్తరే యెడ్డిదాన. తన్నెల్ల గొడ్తరు."

"ఆ దొర్సాని రానిస్తదవ్వా"

పిల్ల వినేటట్టు లేదు. వాన తగ్గుముఖం పట్టే సూచన కనిపిస్తున్నది. కాని గాలి గట్టిగా వీచినప్పుడు గుడిసె కదులుతున్నది గుడిసె కదిలినప్పుడల్లా ముసలమ్మ అదిరి పోతున్నది. పిల్ల ఒడిలో కదిలినప్పుడల్లా పడుకోబెట్టే ప్రయత్నం చేసింది. కాని పిల్ల లేచి నిల్చుంది. అరఫర్లాంగు దూరంలో వున్న మేడవైపు ఆశతో చూస్తున్నది.

"పోదాం పాయే" పిల్ల పట్టుబట్టింది.

"చిన్న సన్నదూరంలేదు. నేనాడికి పోక తొలిగెనే మంచిగలుస్తనేమొ" నిరాశ పడింది.

నేలమీద చేతులానించి బలం కూడదీసుకొని లేవబోయింది కీళ్ళు లేవనియ్యలేదు.

"ఈ కీళ్ళు పాడుగాను" అనుకొని విలాగైతేనేం మనుమరాలి సహాయంతో లేచి నిల్చుంది. అప్పుడే అడుగులు వేయనేర్చిన పాపలా మెల్లగా అడుగులు వేస్తూ ఎల్లి మూలకున్న కుండమూత తీసి లోపల చెయ్యి పెట్టింది.

"అయ్యో ఇండ్లకు గూడ నీళ్ళు బొయ్యినై" అని ఒక కాగితాల దొంతిని తీసి, వాటి మధ్యనున్న ఒక తడిసిన పోటోను తీసుకొని ఒకసారి మసక కళ్ళతో చూసి, మనసులోనే మొక్కుకొని రవికె చాటున దాచుకుంది.

"అదేందే అవ్వ"

"మీ తాతది పోటువ"

అది ఆమె భర్త ఇరవైయేళ్ళవాడు చచ్చినప్పుడు కుర్చీలో కూర్చోబెట్టి నలుగురూ పట్టుకోగా తీయించిన ఫొటో, అది ఆ జీవి మొదటి ఫొటో.

"సచ్చి యాగన్నవో, సుఖంగ ఉన్నవు. నీయెంటనన్నుగూడదీస్కపోయింటె నాకీ తిప్పలుండకుండె" గద్గద కంఠంతో అంది. పైన కప్పుకున్న బొంతను, గొంగడిని ఒకసారి పిండింది తన చీరెను, పిల్ల

# పిచ్చితల్లి

గౌనును కూడా పిండింది. గొంగళిని కుంచి లాగా చేసి పిల్ల తలమీద కప్పి, తాను బొంతను కప్పుకొని, అల్యూమినియం పాత్రను చేతిలో పట్టుకొని, గుడిసెను ఒక్కసారి కలయ జూసి

"పో బిడ్డా పో, పల్లె గుడిసె కాసె బాగున్నదో లేదో" అంటూ బయటకు కాలు పెట్టిందో లేదో, బలమైన గాలిబుట్ట ముఖానికి కొట్టింది. ఆ దెబ్బకు తూలి కొంచెం విలవిలలాడి కుప్పకూలిపోయింది. పిల్ల లేపింది. పడిపోయిన పాత్రను లాగేసుకొని అవ్వను నడిపించింది.

చుట్టూ పెద్ద చెరువు లాగా కనిపించింది. ఎక్కడ మిట్ట వున్నదో, ఎక్కడ పల్లం వున్నదో తెలియదు. అడ్డువచ్చిన దాన్నల్లా చంకలో కట్టుకుంటూ, శ్రీకాకుళం వైపు పారే వాగులో కలవటానికి నీళ్ళన్ని బరువుగా పారుతున్నాయి.

మేడ వచ్చింది.


సముద్రంలో కొయ్యపడవ దొరికినట్లు యింది. గేటు గాలికి ఎప్పుడో తెరచుకుని వున్నది. ఇంతసేపటికి కొందరతో పిల్ల ముసలమ్మను లోనికి పరిగెత్తించింది. మెట్లెక్కించింది. అది బయటివాలు. మీద కప్పున్నది. పిల్ల తన గౌను పిండుకున్నది. అవ్వ చీర పిండింది. పండ్లు కొరుకులు ఆరబెట్టింది. వాన పూర్తిగా తగ్గుముఖం పట్టింది. అక్కడొక వరిగిపోయిన బెంచి చెక్కవుంటే ఒక మూలకేసుకొని, ఆ యింటిని గురించి, ఆ యింటి యజమానురాలును గురించి ఆలోచిస్తూ కూర్చుంది ముసలమ్మ.

చాలా పాతమేడ. వాయువ్యదిశగా వున్న ఒకటు భాగం మాత్రమే అంతో యింతో బాగుంది. వెనుక భాగాలు శిథిలమై పడిపోయాయి. అంత పెద్ద పాడుబడ్డమేడలో యీ ఛంగా దొరసాని ఒంటరిగా వుండటం ఆశ్చర్యం కలిగించింది. ఆమె భర్త ఏనాడో చనిపోయాడు. దగ్గర బంధువుల నకలరీ యీమె పరిచయ్యలేదు. ఆమె సొంత అన్నదమ్ములు బాగా ధనవంతులు కావటంతో యీమెను అసలు పట్టించుకోలేదు. ఆమెకు ఒక్కతే కూతురు. ఢిల్లీలో భర్తతో వుండేది. పదేళ్ళక్రితం కారు ప్రమాదంలో చనిపోయింది. అప్పటినుంచీ మరీ ఒంటరిదైపోయింది.

పెళ్ళిలో తనతోపాటు వచ్చిన దాసీదాన్ని తప్ప ఎవరినీ నమ్మదని చెప్పుకుంటారు. ఆ దాసీది పొద్దున్న, సాయంత్రం అన్నీ యీపని చేసి వెడుతుంది. నీళ్ళు పట్టేవాళ్ళు ఒకోసారి రావటానికి వస్తుంది.

దొరసాని మీదినుంచి పడిపోయిన తన కూతురు - మీదికి మళ్ళటి ముసలమ్మ లోపలికి. ఆమె ఎంత చెప్పినా వినకుండా ఒక తాగుబోతును పెండ్లాడింది.

వాడు తప్పతాగి బావిలో పడి చనిపోయాడు. అప్పట్నుంచి తిరగకుండానే చని




కందును చేతిలో పెట్టి తనను దగాచేసి వెళ్ళిపోయింది కూతురు.

అప్పట్నుంచి యీ మనుమరాలుకు మనసారా తల్లి, తండ్రీ.

తన మనుమరాలు ప్రొద్దుట్నుంచి ఏమీ తినలేదని గుర్తుకు వచ్చి కుమిలిపోయింది.

పిల్లమాత్రం ఆకలిని మరిచి వింతో ఉత్సాహంతో మేడంతా తిరిగి చూస్తున్నది.

"అవ్వా, అవ్వా" గట్టిగా పిల్చిందిపిల్ల. కంఠంలో వింతో భయం.

"ఏమిట్రా బిడ్డా" ఆదుర్దాగా తల పైకెత్తి చూస్తూ అన్నది.

"దొర్సాని, దొర్సాని" ఏం చెప్పాలో తోచలేదు.

దొరసాని వచ్చిందేమోనని కొంచెంగా లేచి కూర్చుంది.

"అవ్వా యిక్కడ దొర్సాని మీద అన్నీ కట్టెలు పడ్డాయి"

"ఆం ఆ" అనుకుంటూ అక్కడికి వెళ్ళింది.

ఊచలులేని కిటికీలోనుంచి చూచేసరికి, దొరసాని నేలమీద పడి వున్నది. ఆ గది పైకప్పులోని కొంత భాగం ఆమెమీద కూలింది. పదో, పదో వాసాలు, పగిలిన పెంకులు ఆమె పైన వున్నాయి. కాళ్ళు పూర్తిగా బురద మట్టిలో కూరుకుపోయి వున్నాయి. తలలో నుండి రక్తం కారుతూ వుంది. అలసిపోయిన మూలుగు సన్నగా వినిపిస్తున్నది. గొళ్ళెం వున్న తలుపు నెట్టి చూసింది. లోన నుండి గడియవేసి వున్నది. కిటికీలో నుండి లోనికి దూకి పిల్ల తలుపు తీసింది.

"ఏమైందమ్మా నీకింత గతి పట్టింది" అంటూ లోనికి వెళ్ళి పిల్ల సాయంతో వెంట వెంటనే వాసాలను తీసేసింది. మట్టినీ పెంకులనూ తొలగించేసింది. దూరంగా వున్న యింకోగదిలోకి పట్టుకుపోయి మంచంమీద పడుకోబెట్టి "దొర్సాని దొర్సాని" అని పిలిచింది.

"ఊం" పలికింది.

"ఏమౌతున్నది దొర్సానీ? ఏమనిపిస్తున్నది?"

"డా...డాక్..." ఎలాగో పెగలించుకొని అడిగింది. పిల్ల అర్థం చేసుకున్నది.

"డాక్టరును పిల్చుకు రమ్మంటున్నదే

అవాఁ నేను పిల్చుకొన్న. నాకు డాకుట రిలు కూన ఉన్నది.''

పిల్ల వైపు కళ్ళు తెరిచి ఎంతో కృతజ్ఞతతో చూసింది దొరసాని.

''పో. పొయ్యి బేగి దొక్కరా. జతునం'' అన్నది ముసలమ్మ.

పిల్ల వెంటనే పరుగుతీసింది.

ముసలమ్మ దొరసానికి పడుకున్నచోటనే పొడిబట్టలు చుట్టబెట్టింది. మూలకున్న 'స్టవ్' మీద 'శానిత్తు' చేసి తాగించింది. పెంకను వేడిచేసి బట్టలో కాపింది

అరగంటలో డాక్టర్ను వెంటబెట్టుకుని వచ్చింది పిల్ల.

డాక్టర్ పరీక్షించి, వెంటనే రెండు


# బ్రిటానియా పాల బిస్కట్



## పెరిగే పాపాయిలకు రుచివంతమైన తోడు!




రుచికరమైన, పుష్టికరమైన
బ్రిటానియా గ్లాక్సో మిల్క్ బికీస్

లింటాస్-BBC.GLXMB 2-203 TL




దివ్య దృష్టి కలిగించు
ఎంబెంబిన ప్రేమ కథ
దృష్టి
ఎస్.ఆర్. నంబిపిళ్ళి
దివ్యదృష్టి, సౌందర్యం సాధ్యమా!
నవల నవయుగ బుక్ సెంటర్....
(విజయవాడ-2) వారి ప్రచురణ.
వెల రు. 10/- లే కూపను.


చూడు లిచ్చాడు. ఆమెతో మాట్లాడించే ప్రయత్నం చేశాడు.

"గండం గడిచింది. వర్వాలేదు" అని ధైర్యం చెప్పాడు. పోతూ పోతూ కూలిన గదినీ, ఆమె మీద పడ్డ వాసాలను చూశాడు. పిల్లకు కొన్ని గోలీలను యిచ్చి యెట్లా వేయవలసిందీ వివరించాడు.

"దొరా, మా అవ్వకుగూడా మూదిచ్చిపో" అని ధైర్యంగా అడిగింది.

"ఏమైంది ?"

"రాంగొద్దుల నంది అనల తడిసింది."

"దుప్పటికప్పి పండుకోబెట్టుయవ్వగ." అనేసి వెళ్ళిపోయాడు.

కంపౌండర్ తలకూ భుజానికీ కట్టుకట్టి వెళ్ళిపోయాడు.

దొరసాని కొంచెం తేరుకున్నది. ముసలవ్వ సహాయంతో దిండుకు ఆనుకొని కూర్చోగలిగింది.

అప్పుడు ముసలవ్వ తన 'కత' చెప్పింది. దొరసాని తల్లీ తండ్రిలేని పిల్లను దగ్గరకు తీసుకొని తల నిమిరింది.

"నాకు మల్ల పాణం వచ్చింది. నీ మనసు రాలే ఒప్పు చూడకుంటె, బతుకు తుంటిన ? పెద్దమాట నాకింకా అన్నం రాకున్నది."

"నీ బంగ్లలకు రాకుంటె నువ్వూ పిల్లనూ అనదేప్రడు ఆ గుడిసెల్లె బొంద పెట్టుండె. పిల్లనే, దాని చేమనిపిచ్చిందీ, 'దొర్సాని బంగ్లాకు జోదాము' అకటె చల్లితే, ధైర్నం జేసిన."

"పిల్ల నోటికెల్ల చెప్పడేలనిపిచ్చిందవ్వా" అన్నది. కన్నీళ్ళు రాలుస్తూ, పిల్లను దిదగ్గ అదుముకుంటూ.

అప్పుడో, తనపాత చీరొకటి తీసుకొని కట్టుకోమంది. పిల్లతో గౌను విప్పేసి, తన జాకెట్లు వేసుకొని, పాతచీరలో సగం ముక్కను కట్టుకోమంది.

"శయ్యాలబట్టే యీ యేసుమనుకో, రేపు కొత్తగౌన్లు తెప్పిస్త" అన్నది. తన దగ్గర కూర్చోబెట్టుకొని బిస్కెట్లతోపాటు పైపైన బువ్వ జాడవేసింది. బొట్టు పెట్టింది. ఈ పనులు చేసి యెవ్వో సంతోష రాక్షింది. హఠాత్తుగా తనజీవితంలో తనకు తెలియని ఇద్దరు వ్యక్తులు ప్రవేశించడం ఆమెకు వింతగా వున్నది.

"పిచ్చిరేమిడ్డి" పిల్ల నడుమును పైకిలేపి

# పిచ్చి తల్లి

ప్రేమగా కళ్ళల్లోకి చూస్తూ అడిగింది.

"లచ్చిమి"

"లచ్చిమి కాదు లక్ష్మి అనాలె లక్ష్మి"

"లచ్మి"

నవ్వింది.

లక్ష్మికి చాలా ఉత్సాహంగా వున్నది. ఏమేమొ మాట్లాడుతున్నది తనకు వచ్చిన పాటలు సగం సగం వినిపించింది తన కోరికలను ఏకరువు పెట్టింది. బడికి పోవాలనీ, మిఠాయి తినాలనీ, సినిమాకు పోవాలనీ, ఇంకా యెన్నెన్నో.

దాసీ వచ్చి వండిపెట్టింది. దొరసానీ లక్ష్మి కలిసి తిన్నారు. ముసలమ్మ దాసి కలిసి తిన్నారు దొరసానికి లక్ష్మికాళ్ళకింత మందుగోళీ వేసింది. ఇద్దరూ ఒకే మంచం మీద పడుకున్నారు.

"నీకు రేపు కొత్త కొత్త గౌన్లు తెప్పిస్త. మిఠాయి గూడ తెప్పిస్త, యింటువ్వు" అన్నది దొరసాని.

"ఊఁ"

"ఒక పంతుల్ను పెట్టి చదువు గూడ చెప్పిస్త. నేను బతికినంక నీ సొమ్ము తొల్లూపోత. మల్ల నువ్వు నాదగ్గరుంటవ."

"మా అవ్వ ఉంటె ఉంట."

"మీ అవ్వ నిన్నిడిచి యాడికి పోది."

ముసలమ్మకు యెంత పెద్దగా వున్నదున్నా నిద్రపట్టలేదు. తొమ్మిదేళ్ళ నుంచి పిల్లను విడిచి ఒక్కరోజు కూడా పడుకోలేదు పిల్ల యేమేమో మాట్లాడుతూ, ఒళ్ళు కప్పి నిద్రపోతుంటూ అప్పుడప్పుడు [illegible] అనుకుంటూ, తన్నుకుంటూ, ఒంటిమీద చేతులు వేసి పడుకునేది. అవన్నీ జ్ఞాపకం చేసుకుంటున్నది.

'ఇన్నేండ్లనుండి దాని పాలుపుచ్చి పెంచిన నాకీ ముసల్దానికి అదిగాకుంటె యెవరెవరు.' అనుకుంది. వింతో ధైర్యం వచ్చింది.

'గుడిసె వ్వాలనుట్టు సొంతదెప్పు. లచ్మి బంగ్లాకే, అయ్యా అవ్వ అని కొత్త గుడిసేసుకుంట' అని బాగా అనుకున్నది. చచ్చిపోయిన తన కూతురును గూర్చి ఆలోచించింది. వింత గింజుకున్నా ఆమెకు తన కూతురు ముఖం గుర్తుకే రాలేదు. ఆమెకు ఆశ్చర్యం కలిగింది. తాను కని పెంచి పెద్ద

చేసిన కూతురు ముఖం మరిచిపోయింది. తా వేం తల్లి అనిపించింది.

'చచ్చిందాని సంగతెందుకు. బతికున్న మనుమరాలే నా బిడ్డ' అనుకునేసరికి ఎంతో తృప్తీ, విశ్వాసమూ కలిగాయి. తన ఒళ్ళు వేడెక్కటం గమనించి రాత్రికి జ్వరం తప్ప దనుకున్నది.

మనుమరాలు కలలలోకి జారిపోయింది.

తన్వేమో జ్వరంతో మనుమరాలు కోసం కలవరించింది.

తెల్లవారింది.

కొత్తగాను వేసుకొని, మిఠాయి తింటూ ఇల్లంతా తిరుగుతున్న లక్ష్మిని చూస్తుంటే దొరసానికి కన్నుల పండువుగా వున్నది. పదిహేనేళ్ళుగా యీ కొంపలో తానుభవించిన ఒంటరితనం కరుగుతున్న ట్లనిపించింది.

ఇరవైయ్యేళ్ల క్రితం తన కూతురు ఇట్లే ఆడుకున్నది.

'మళ్ళీ తన కూతురే ఈ రూపంలో బ్రతికొచ్చిందా' అన్న భావం కూడా కలిగింది. ఆ దినమంతా యీ భావం ఆమె మనసును వెంటాడుతూనే వున్నది. 'అంత పెద్ద వానలో తడుస్తూ తనను బ్రతికించ టానికే లక్ష్మి వచ్చింది.' అనే విశ్వాసం ఆమెలో బలపడింది.

'తన మనుమరాలేనా?' అనిపించింది ముసలమ్మకు.

'పాయి ముందే దిష్టి కండ్లు' అని తనను తిట్టుకున్నది.

"అంతగనం ఉర్కకే పిల్లా పడగలవు" అన్నది.

"నన్ను పిల్లా గిల్లా అనకు. నా పేరు లచ్చి" అన్నది.

ముసలమ్మ ఆశ్చర్యపోయింది. తల తిరిగి నట్లయింది.

సాయంత్రం ఐదు కాగానే చదువు చెప్ప టానికి ఒక పంతులు వచ్చాడు. లక్ష్మి శ్రద్ధగానే అక్షరాలు దిద్దింది.

మూడురోజులు గడిచినై. తన 'పిల్ల' ఒక్కసారి కూడా తనతో మాట్లాడలేదు. దొరసాని మాత్రం అప్పుడప్పుడు మాట్లాడింది.

"మవ్వా నీ మన్మరాలూ యీడనే వుండుంట్రడీ. నాకు పాణం బోసింట్రడు. వాగ్గల్సిన దాంట్లో మీకింత బెడ్త.

# పిచ్చి తల్లి

నాకింకెవలున్నరు" అన్నది. కాని ఆ మాటలు ముసలమ్మకు నమ్మకం కల్గించ లేదు.

'దొరసాని తన పిల్లను తన నుండి వేరు చేస్తున్నదా?' రాత్రింబగళ్ళు యిదే ఆలోచన. పంతుల్ను కూడా అనుమానిం చింది.

'పంతులు సదూజెప్తున్నడా, లేకపోతే పసిదానికేమన్న నూరిపోస్తున్నడా?'' అను కొని అతడున్నంత సేపూ దగ్గరగానే తిర గాడేది.

నాల్గోరోజు తానే

"తిందాం దాయె 'లచ్చి'" అనిపిలిచింది.

"నేను అమ్మతోటే తింట"

జవాబు వినగానే తలగిర్రున తిరిగి నట్లయింది. అరనిమిషం సేపు కళ్ళుమూసుకు పోయినై. సర్వస్వం కోల్పోయిన దీనురాలి

---

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

---

లాగా చూసింది. తనను చూడని తన మనుమరాలివైపు. ఏవో ఆకారంలేని ఆలో చనలు సుడులు తిరిగాయి.

"ఈ ముసలిదానితోటి ఆటెందుకాడు తున్నవ్ దేవుడా'' ఆక్రోశించింది.

ఒక విధంగా తన బరువు దిగిందనే లీలగా అనిపించింది. కాని గుండెమాత్రం ఎంతో బరువెక్కింది. కన్నీళ్ళు ఆగటంలేదు. గట్టిగా యేడ్చే స్వాతంత్ర్యం కూడాలేదు. శోకాన్ని దిగమింగటం పెద్ద సమస్యగా వున్నది. పిల్లతో మాట్లాడాలనుకున్నది. కాని 'ఆ పసిదానికేం తెలుస్తదికోత' అను కున్నది.

దొరసానితో మాట్లాడాలనిపించింది. కాని మనస్కరించలేదు.

'అది దొర్సానా? మాయలాడి. నా బిడ్డకు మిఠాయిల మర్మమందు బెట్టి మాయ జేసింది. దాంతోనేం మాట్లాడాలె.' అనుకున్నది. తానట్లా అనుకున్నందుకు ఆశ్చర్యపోయింది.

అంతలో ఒక రిక్షావచ్చి గేట్లో ఆగింది. దొరసానీ, లక్ష్మి ఎక్కారు. అవ్వ వైపు చూడకుండానే.

"అవ్వా... అమ్మ, నేనూ సిన్మాకు బోతున్నం. ఇల్లు కాస్తుండు నిద్ర బొయ్యేవు.'' అన్నది లక్ష్మి రిక్షకదిలింది.

ముసలమ్మ ఏమో మాట్లాడాలని ప్రయత్నించింది కాని మాట పెగలలేదు. తల అంతా మొద్దుబారి పోయినట్లయింది. ఒక్క క్షణం తలకిందికీ కాళ్ళు పైకీ అయినట్లనిపించింది. అప్రయత్నంగా కళ్ళు మూసుకున్నది. మూసుకున్న స్పృహ లేదు. అంతా చీకటి. తాను గుడ్డిదాన్నై పోయానని విపరీతమైన ఆందోళనకు గురైంది కళ్ళు తెరిచింది. ఆ మేడ తన మీద కూలిపోతున్నట్లుగా అనిపించి కెవ్వున కేకేసి ముందుకు పరిగెత్తి నిల్చింది. మేడ కూలలేదు. అట్నే తలనుపట్టుకొని వాకిట్లో కూచుంది. ఆమెకు భద్రతలేకుండా మూలకు పడివున్న తన 'ఆస్తి' గుర్తుకు వచ్చింది. మళ్ళీ పైకెక్కింది. పాత్రలను, గొంగడిని బొంతలో కట్టి భుజాన వేసుకొని వాకిట్లోకి వచ్చింది. ఆమె దృష్టి తాను కట్టుకున్న చీరమీద పడింది.

అది దొరసాని యిచ్చిన చీర.

వెంటనే విడిచేసి దూరంగా విసిరేసింది.

తనను తాను చూసుకోగానే నవ్వొచ్చింది.

ఇన్ని రోజులుగా బలవంతంగా అణచు కున్న దుఃఖం నవ్వుగా మారిందా అన్నట్లుగా వికటాట్టహాసం చేసింది. భూమిని కాళ్ళతో తన్నుతూ నవ్వింది. గోడలను గోళ్ళతో గీరుతూ నవ్వింది. వెంటనే ఆయాసం భరించలేక కడుపుపట్టుకొని ఏడ్చింది.

అక్కడక్కడ వున్న చిన్న చిన్న మొక్క లను పీకేసింది. మూలకో నీళ్ళకుండ వుంటే తన తలమీదినుండి గుమ్మరించు కొని, ఖాళీ కుండను నేలకేసి కొట్టింది. చెల్లాచెదరైన కుండపెంకులను ఏరి తన బొంతలో కట్టుకొంది.

చలికి వణకుతూ గేటు దాటింది.

అక్కడ గోడవారుగా కచ్చె ఒకటి పడి వుంటే ఊతగా తీసుకుంది. గవ్వకళ్ళతో గుడ్డిగా ముందుకు చూస్తూ సాగింది.

ఎప్పుడో శ్మశానం వైపు పారే వాగులో కలిసిపోయిన గుడిసె వైపు ఆమె కాళ్ళు ఆమెను నడిపించినై.